# గ్రామసభల ద్వారా ప్రజల సమస్యలకు వేగవంతమైన పరిష్కారం

## జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, అడిషనల్ ఎస్పీ నర్సింహా రెడ్డి

బతుకమ్మ భిక్కనూరు: గ్రామసభల ద్వారా ప్రజల సమస్యలకు వేగవంతంగా పరిష్కారం లభిస్తుందని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు.

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా బుధవారం భిక్కనూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక గ్రామసభలో జిల్లా కలెక్టర్, జిల్లా అడిషనల్ ఎస్పీ నర్సింహారెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన గ్రామస్థుల సమస్యలు, అభివృద్ధి అవసరాలు, సంక్షేమ పథకాల అమలు తీరును గ్రామస్థులతో కలిసి సమీక్షించారు. గ్రామ ప్రజల నుంచి వినతులు స్వీకరించి, సంబంధిత శాఖల అధికారులు వాటిపై తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ నెల 4, 6, 8, 10 తేదీలలో నాలుగు దఫాలుగా నిర్వహిస్తున్న ప్రత్యేక గ్రామసభల ద్వారా గ్రామాభివృద్ధికి సంబంధించిన పలు కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు.

గ్రామంలో ఉన్న పూరి గుడిసెలను గుర్తించి అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా గ్రామంలో 10 పూరి గుడిసెలను గుర్తించినట్లు తెలిపారు.

ఎస్ఐఆర్ (ూ×=) కార్యక్రమంలో భాగంగా ఇంటింటి సర్వే నిర్వహిస్తూ, 18 సంవత్సరాలు నిండిన అర్హులైన వారిని ఓటరు జాబితాలో నమోదు చేయడం, డబుల్ ఓటర్ల పేర్లను తొలగించడం జరుగుతోందని పేర్కొన్నారు.









అదేవిధంగా, రైతులకు ఆయిల్ పామ్ సాగుపై విస్తృత అవగాహన కల్పించి, పంట విస్తీర్ణాన్ని పెంచేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రతి అర్హులైన లబ్దిదారులకు చేరేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గ్రామాభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని పేర్కొంటూ, గ్రామ సభల ద్వారా పరిష్కారం లభిస్తుందని తెలిపారు.

అనంతరం "అరైవ్ అలైవ్" కార్యక్రమాన్ని నిర్వహించి, రహదారి భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్లను పంపిణీ చేసి, ప్రతి ప్రయాణంలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టట్ వీఎ గిరి, గ్రామ సర్పంచ్ రేఖ, సంబంధిత జిల్లా అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, మండల స్థాయి అధికారులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎస్సైని సన్మానించిన సర్పంచ్, ఉపసర్పంచ్

### రాత్రి వేళలో గ్రామాలలో పెట్రోల్ నిర్వహించాలి



ఇందల్వాయి,బతుకమ్మ ఇందల్వాయి మండల కేంద్రంలోని ఇందల్వాయి పోలీస్ స్టేషన్లో ఎస్సై సుమలతను మర్యాదపూర్వకంగా ఇందల్వాయి గ్రామ సర్పంచ్ లోకని గంగామణి గంగారం,ఉపసర్పంచ్ మోత్కూరి శ్రీని వాస్ గౌడ్ కలిసి శాలువతో సత్కరించారు..అనంతరం వారు మాట్లాడుతూ గ్రామాలలో దొంగల బీభత్సం ఎక్కువ ఉన్నందున గ్రామాలలో నిర్వహించాలని కోరారు. కొన్నిచోట్ల అవాంఛనీయ ఘటనలు జరిగే అవకాశం ఉన్నందున వాటిని నియంత్రించాలని ఎస్సైని కోరారు.దీనికి స్పందించిన ఎస్సై సుమలత మాట్లాడుతూ ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు.బాధ్యుల ఎవరైనా చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ సుమలత తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్లు పాల్గొన్నారు.

## పోలీసుల విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తికి రెండేళ్ల జైలుశిక్ష

నిజామాబాద్ లీగల్, బతుకమ్మ :ట్రాఫిక్ విధులలో ఉన్న పోలీసుల విధులకు ఆటంకం కలిగించి, గాయపరిచిన గౌతమ్ రెడ్డికి రెండు సంవత్సరాల జైలుశిక్ష, ఐదు వేల రూపాయల జరిమానా విధిస్తూ నిజామాబాద్ నాల్గవ అదనపు జిల్లా సెషన్స్ జడ్జి దారావత్ దుర్గా ప్రసాద్ బుధవారం తీర్పు చెప్పారు. తీర్పులోని వివరాలు నిజామాబాద్ నగరంలోని కంటేశ్వర్ రహదారిలో 25 మే, 2025 న డ్రంక్ అండ్ డ్రైవ్ సోదాలు నిర్వహిస్తుండగా అక్కడికి వచ్చిన మోటారు వాహనదారుడు గౌతమ్ రెడ్డి పోలీసులను భూతుమాటలు తిడుతూ వాహనదార్లకు ఇబ్బంది కలిగించాడు. గౌతమ్ రెడ్డి మద్యం తాగిండా లేదా అని బ్రీత్ ఎనలైజర్ చేయబోగ ట్రాఫిక్ పోలీసు అధికారి సుమన్ గొంతు పిసికి చంపే ప్రయత్నాలు చేశాడనే నేర నిర్ధారణ కాలేదు కాని సుమన్ పోలీసు అధికారిని కొట్టి గాయపరచి, పోలీసుల విధులకు ఆటంకం కల్పించినాడనే నేరం రుజువు అయినట్లు నిర్ధారణ అయినట్లు ప్రకటించి గౌతమ్ రెడ్డికి రెండు సంవత్సరాల జైలుశిక్షతో పాటు ఐదు వేల రూపాయల జరిమానా విధిస్తూ జడ్జి దుర్గా ప్రసాద్ తీర్పు చెప్పారు. జరిమానా చెల్లించని యెడల అదనంగా ఆరు నెలల జైలుశిక్ష అనుభవించాలని తీర్పులో పేర్కొన్నారు.

# క్యాన్సర్‌కు ముఖ్య కారకం ప్లాస్టిక్ వాడకం

## మున్సిపల్ చైర్మన్ బోదిరె నాగమణి స్వామి

భీమ్ గల్, బతుకమ్మ :విచ్చలవిడిగా వాడుతున్న ప్లాస్టిక్ క్యాన్సర్ వ్యాధికి ముఖ్య కారణ భూతంగా మారిందని మున్సిపల్ చైర్మన్ బొదిరే నాగమణి స్వామి అన్నారు. బుధవారం తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 01వ, 08వ,12వ వార్డులలో వార్డ్ సభలను నిర్వహించారు.ఈ సమావేశంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికకు సంబంధించిన అనేక అంశాలను ప్రజలకు చైర్మన్ వివరించారు. పట్టణంలో త్వరలో ప్రత్యేక పారిశుద్ధ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ప్లాస్టిక్ కవర్ల నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. నూతన గృహ నిర్మాణాలు చేపట్టేవారు తప్పనిసరిగా ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలన్నారు.రాబోయ్యే వర్షాకాల సన్నద్ధత, ప్రజలు డెంగ్యూ మలేరియా బరిన పడకుండా పరిసరాల పరిశుభ్రత, సురక్షిత తాగునీరు, తడి-పొడి చెత్త సేకరణ గురించి ప్రజలకు అవగాహనా కల్పించి, పలు సూచనలు చేశారు.ఈ వర్షాకాలములో ప్రతి ఒక్కరు మొక్కలు నాటావాలేనని, ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రములో వివిధ శాఖల అధికారులు వారి యొక్క ప్రగతి ప్రణాళికను చదివి వినిపించారు. కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ శ్రీమతి సంటి లత నర్సయ్య, కౌన్సిలర్ ఆరెపల్లి శ్రీజ నాగేంద్రబాబు. సందీప్. మల్లెల అనుపమ ప్రసాద్. తోట సతీష్. సంగ్యా నాయక్. పట్టణ అధ్యక్షుడు పర్స అనంతరావు. ఏఎస్సై సత్తార్. మరియు వివిధ శాఖల అధికారులు మహిళా సంఘ సభ్యులు, వార్డ్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ స్థాయిలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ల సాధనకు ఉద్యమిస్తా

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 50 శాతం సీట్లు ఇస్తాం

## చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య, శ్రీకాంతాచారిల రుణం తీర్చుకోవడానికే బీసీ ఉద్యమం

### తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత

హైదరాబాద్, బతుకమ్మ : చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య, శ్రీకాంతాచారిల రుణం తీర్చుకోవడానికే బీసీ రిజర్వేషన్ల సాధన ఉద్యమం ప్రారంభించానని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత అన్నారు. బుధవారం బంజారాహిల్స్ లోని టీఆర్ఎస్ కార్యాలయంలో బీసీ నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కవిత మాట్లాడుతూ తాము చేసిన ఉద్యమాలకు దిగివచ్చే రాష్ట్ర ప్రభుత్వం విద్య, ఉద్యోగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు, స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు అసెంబ్లీ, కౌన్సిల్ లో తీర్మానం చేసి పంపిందన్నారు. బిల్లు కేంద్రానికి పంపి చేతులు దులుపుకున్న ముఖ్యమంత్రి దాని ఆమోదం కోసం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచే ప్రయత్నాలేవి చేయడం లేదన్నారు. దేశవ్యాప్తంగా బీసీలకు 50 శాతం రిజర్వేషన్ల సాధన కోసం ఉద్యమిస్తానని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలంగాణ రక్షణ సేన తరపున 50 శాతం టికెట్లు బీసీ నాయకులకు ఇస్తానని హామీ ఇచ్చారు.



# జిల్లాకు ఐదుగురు తాత్కాలిక తహసీల్దార్లు

MRO

నిజామాబాద్, బతుకమ్మ:నిజామాబాద్: జిల్లాలో ఖాళీగా ఉన్న వివిధ మండలాలకు తాత్కాలిక (అడ్హాక్) పద్ధతిలో తహసీల్దార్లను కేటాయించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఇంటింటి సర్వే (సర్) నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా జిల్లాలో ఈ నెల 25 నుంచి సర్ ప్రారంభం గానుంది. ఈ ప్రక్రియలో సొంత జిల్లాకు చెందిన వారు మండలాదికారుగా ఉండరాదనే నిబంధనలు ఉన్నాయి. దీనిపై దృష్టి సారించిన సీసీఎల్ఎ కమిషనర్ లోకేష్ కుమార్ డిప్యూటీ తహసీల్దార్లే ఇంచార్జి తహసీల్దార్లుగా ఉన్న నాలుగు మండలాలకు మూడు జిల్లాలకు చెందిన డీటీ లను తాత్కాలిక తహసీల్దారులుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసారు. జగిత్యాల్ జిల్లా నుంచి పరంకుశం శ్రీకాంత్,ఖాజా షమి అహ్మద్,నిర్మల్ జిల్లా నుంచి ఎస్. మంజుల,తలారి పుష్ప,ఆదిలాబాద్ జిల్లా నుంచి దోమటి శేఖర్ రానున్నారు. వీరిని నిజామాబాద్ రూరల్,నిజామాబాద్ నార్త్,ఎడపల్లి,రెంజల్ తో పాటు కలెక్టరేట్ లో నియమించనున్నారు.

**జిల్లా నుంచి వెళ్తున్న డీటీలు...**

నిజామాబాద్ జిల్లాలోని ఐదుగురు డీటీలకు తాత్కాలిక తహసీల్దారులుగా పదోన్నతి కల్పిస్తూ నిర్మల్,ఆదిలాబాద్ జిల్లాలకు కేటాయించారు. వై.ఎస్. ప్రవీణ్ కుమార్,వై.గంగాధర్,బి. రాజశేఖర్,అసియా ఫాతిమ,దీప రాణి జిల్లాను వీడనున్నారు.